నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మోతీనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఏఈ రాకేష్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కె.వి. మైహోం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సీజీఆర్ స్కూల్ రోడ్డు నుంచి బిర్యాని టైమ్స్ లైన్ వరకు, 11కె.వి. సాయినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అయ్యప్ప సొసైటీ రోడ్డు నెంబర్ 52 నుంచి 60 వరకు, అయ్యప్ప సొసైటీ కార్యాలయం ప్రాంతంలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌కు సన్మానం



బాలానగర్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన బండి రమేష్‌ను గురువారం పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ, నాయకులు అశోక్, అరవింద్‌రెడ్డి, రాజు, గోపాల్ చౌదరి, తరుణ్ పాల్గొన్నారు.

21న యోగా డే వేడుకలు



ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆహ్వానిస్తున్న మాధవరం కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి: యోగా దినోత్సవ వేడుకలకు హాజరవ్వాలని గురువారం ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం అందజేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఈ నెల 21న యోగా డే సందర్భంగా ఉదయం 5:30 గంటలకు కూకట్‌పల్లిలోని ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో 2 వేల మందితో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

మూసాపేటలో నేడు ఎమ్మెల్యే పర్యటన

మూసాపేట: మూసాపేట డివిజన్‌లో చెరువు, నాలాను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది గురువార ఓ ప్రకటనలో తెలిపింది. శుక్రవారం ఉదయం 8:30 గంటలకు ఎమ్మెల్యే మైసమ్మ చెరువు పరిశీలన, కబీర్‌నగర్ నాలా పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం మోతీనగర్ వార్డు కార్యాలయంలో సమీక్షా సమావేశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌కు సన్మానం

నిజాంపేట్: డాక్టర్ అద్దంకి స్వామిదాస్ రంజిత్ ఓఫీర్ టెలి కమ్యూనికేషన్స్ ఆఫీస్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం నిజాంపేట్ గ్రౌండ్స్‌లో రంజిత్‌కు పౌర సన్మానం చేశారు. పలువురు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డా.రంజిత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

మోగిన బడి గంట

- ఉత్సాహంగా హాజరైన విద్యార్థులు
- పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ



మూసాపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు

కూకట్‌పల్లి: వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. పాఠశాలలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను పలువురు నాయకులు అందజేశారు. మధ్యాహ్నం భోజనం సైతనం ఏర్పాటు చేశారు. మోతీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో వివిధ రకాల డెకరేషన్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వాగతం పలికారు. మూసాపేట డివిజన్ బబ్బుగూడ పాఠశాలలో కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం కూకట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశలు నిలబెడుతూ, ఉన్నత చదువులు చదువుకుని దేశానికి, తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కిషన్, ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

మోతీనగర్: బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాకుల దేవి, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు, నాయకులు బోడ వెంకటేశ్వరరావు, ఎర్ర స్వామి, శ్రీధర్, భాస్కర్, అబ్బాస్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో..


ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాం, పాఠ్య పుస్తకాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన మొదటి రోజునే ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించటం ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం సుందర్ రావు, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బబ్బుగూడ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ మహేందర్



శంషీగూడ పాఠశాలలో పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వినూత్నంగా విద్యార్థులకు స్వాగతం పలికిన మూసాపేటలోని ఓ కిడ్డీ స్కూల్ నిర్వాహకులు



తెలంగాణ రాష్ట్ర నూతన కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం కాంగ్రెస్ పార్టీ వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు సంజీవరావు, కుమార్‌యాదవ్, దోరపల్లి పరశురాములు, బొల్లం యాకయ్యలు కలిసి సన్మానించారు. - ఆల్విన్‌కాలనీ

కాలనీ అభివృద్ధికి తోడ్పాటు



కమిటీని సన్మానిస్తున్న బండి రమేష్ తదితరులు

మోతీనగర్: కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ తులసినగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా గెలిచిన అంకిత్‌సింగ్ ఠాకూర్, చైర్మన్ పాండు యాదవ్, కమిటీ సభ్యులు గురువారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారిని బండి రమేష్ సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు వెంకటరమణాచారి, శ్రీకాంత్, ఎల్లయ్య, రామారావు, ఓంకార్, మోహిత్‌సింగ్, శివ, సంజయ్ యాదవ్, సురేష్ పాల్గొన్నారు.

పైపులైన్‌లో చెత్తా చెదారాన్ని తొలగించాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

మోతీనగర్: పేరుకుపోయినా చెత్తాచెదారాన్ని తొలగించాలని కార్పొరేటర్ సబిహాబేగం ఆదేశించారు. రాజీవ్ గాంధీ నగర్‌లో తొమ్మిది లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మ్యాన్‌హోల్ మూత ఓపెన్ చేసి మురుగునీరు ప్రవాహ లెవెల్‌ని పరీక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ రియాజ్, రమేష్, అస్లాం, సలావుద్దీన్, రాంబాబు, మల్లేష్, కృష్ణ, తాతారావు, రఫీ, ముత్యాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుదారులకు మంజూరైన రూ. 4.30 లక్షల విలువ గల మూడు ఎల్‌ఓసీలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసాఖాన్, బోయిని మహేష్, సంధ్యారెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నిజాంపేట్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీ, బస్తీ ప్రజలు కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



హన్మంత్‌రెడ్డికి సమస్యలు వివరిస్తున్న కాలనీల ప్రజలు

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వివేక్‌నగర్‌లోని హిందూ శ్మశాన వాటికలో డ్రైనేజీ లైన్, అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యపాట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రవీందర్, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



పనుల గురించి తెలుసుకుంటున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రభాకర్, మహేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ
- సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆల్విన్‌కాలనీ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. 26 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.10.64 లక్షల విలువ గల చెక్కులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కోనేరు ప్రసాద్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్, గోపాల్, లింగం, సత్యనారాయణ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులు సీజ్

కుత్బుల్లాపూర్: ఫిట్‌నెస్ సరిగ్గా లేని పలు బస్సులను మేడ్చల్ ఆర్టీవో అధికారులు సీజ్ చేశారు. జిల్లా రవాణా అధికారి రఘునందన్ గౌడ్ ఆదేశాలతో గురువారం కొంపల్లి, సుభాష్ నగర్ పైపులైన్ రోడ్డు, జీడిమెట్ల చౌరస్తా, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఫిట్‌నెస్ సరిగ్గా లేకుండా, సరైన పత్రాలు చూపించకుండా తిరుగుతున్న ఐదు బస్సులను గుర్తించి సీజ్ చేశారు. మొత్తం నియోజకవర్గ పరిధిలోని ఐదు స్కూల్ లకు సంబంధించిన వాహనాలను మేడ్చల్ కార్యాలయానికి తరలించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిల్ప, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు త్రివేణి, మహేష్, చంద్రశేఖర్, సిబ్బంది గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, పాషా, పాండు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



గోపాల్ (ఫైల్)

మూసాపేట: సోదరి ఇంటికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో రెడ్డిమాసు గోపాల్ (28) నివాసముంటున్నాడు. మంగళవారం సోదరి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. సోదరి ఇంటికి వెళ్లకపోవటంతో అనుమానం వచ్చి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఫోన్ రూమ్‌లోని బ్యాగులో కనిపించింది. క్రిప్టో కరెన్సీలో పెట్టిన డబ్బులు నష్టపోవటంతో ఏదైనా నిర్ణయం తీసుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. తమ్ముడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యమెందుకు?

- ఫతేనగర్ ఫ్లై ఓవర్ పనులను పూర్తి చేయాలి
- కాలనీ వాసులకు ఇబ్బందులు కలిగించొద్దు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భరత్‌నగర్ నాలా పనులు పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని, అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. అనంతరం ఫతేనగర్‌లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పర్యటించారు. స్థానిక ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. మార్కెట్ ధరకు అధికంగా నష్ట పరిహారం అందించాలని కోరారు. గతంలో బాలానగర్ ఫ్లై ఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేశామని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో బాలానగర్ ఫ్లై ఓవర్‌ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకు అండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

స్థలాల అమ్మకం నిధుల్లో.. అభివృద్ధికి కొంతైనా కేటాయించాలి

కూకట్‌పల్లి: హౌసింగ్ బోర్డులోని స్థలాలు అమ్మడం ద్వారా వచ్చిన రూ.142 కోట్లలో కొంతైనా నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ రోజైనా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు. ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్, శ్మశాన వాటికలు, స్కూల్స్, ఆలయాలు, చర్చి, మసీదు, క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా హైదరాబాద్‌లో ఈ విధంగానే స్థలాలు అమ్ముకోవడం, సొమ్ము చేసుకోవటం తప్ప మంచి చేయాలని ఆలోచన ఉండదన్నారు.

వసతులు లేక.. వైద్యం అందక!

సమస్యల వలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- ఇరుక్కు గదుల్లోనే వైద్యం
- ఇబ్బందులు పడుతున్న రోగులు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు లేక ఎండలో ఉన్న పేషెంట్లు



కిచెన్‌లో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్



ఇరుకు గదిలోనే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇరుక్కు గదుల్లోనే వైద్యం అందిస్తున్నారు. కూర్చోడానికి కూడా కుర్చీలు లేక పేషెంట్లు బయట వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ లైన్స్ టౌన్ కాలనీలో ఏర్పాటు చేసిన యూపీహెచ్‌సీ కేంద్రం ఇరుకుగా మారి రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వందకు పైగా రోగులు వివిధ చికిత్సల నిమిత్తం వస్తుంటారు. వీరితో పాటు సోమ, శుక్రవారాలు గర్భిణులు వస్తారు. సదుపాయలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఇద్దరు ఫార్మాసిస్టులు, అకౌంటెంట్, ఐదురుగు ఎ.ఎన్.ఎం.ఎస్‌లు, ఓ డాక్టరు విధులు నిర్వహిస్తున్నారు. వైద్య సదుపాయలు మాత్రం అంతంతే ఉన్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి రోజు ఓపీకి వంద మంది

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజు వందకు పైగా ఓపీ పెషెంట్లు వస్తుంటారు. రూ.15 వేల అద్దెతో చిన్న రూములో వైద్య సేవలు అందిస్తున్నారు. హాల్‌లో మందుల సరఫరా, బెడ్రూంలో డాక్టర్ క్యాబిన్, వంట గదిలో వైద్య పరీక్షలు, మరో రూమ్‌లో మందుల నిల్వ, రోడ్లపై పేషెంట్లు ఇది కేంద్రం పరిస్థితి. మందులు లేకపోవడంతో పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన కేంద్రాన్ని సరిపడా స్థలంలో ఏర్పాటు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు అందుబాటులో లేక నర్సులు, ఏఎన్‌ఎం ప్రసవానికి వచ్చిన అరుణ అనే మహిళకు డెలివరీ చేశారు. నవజాత శిశువుతో పాటు మహిళ కూడా మృతి చెందింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరైన వసతులు కల్పించాలని కోరుతున్నారు.